

## కలెక్టర్‌ను కలిసిన గుర్రాలచెరువు గ్రామ మహిళలు

5లో


# నవతరం

తెలంగాణ రౌండప్

మంగళవారం, ఫిబ్రవరి 7, 2023 పేజీలు 8


# మట్టి దొంగలపై చర్యలు శూన్యం



రెండు గుట్టలను మాయం చేసే పనిలో నిమగ్నమైన దొంగ ముఠా

- అనుమతి ఒకచోట... తొలకాలు మరోచోట
- అటువైపు ఎవర్ని రాకుండా కాపలాగా ఉన్న సర్పంచ్
- రెవెన్యూ అధికారుల మౌనం ఎందుకు...
- రెవిన్యూ అధికారుల వాటా ఎంత?
- కార్యాలయానికే పరిమితమైన ఆర్.ఐ.

కొత్తగా వచ్చిన తాసిల్దార్ వీరిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో అని ఎదురుచూస్తున్న మండల ప్రజలు

- పిడి యాక్ట్ కేసులు నమోదు చేయాలంటున్న ప్రతిపక్ష నాయకులు
- చేలకు వెళ్లే రోడ్లంతా గుంతలమయం
- వార్తలు రాస్తే కేసులు పెడుతమంటూ బెదిరించే ప్రయత్నం
- ఈ సర్పంచ్ పై మరిన్ని అక్రమాలు బట్టబయలు చేసే పనిలో 'నవతరం' నిఘా టీం!



6లో

## ప్రజాఉద్యమ కవి, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి కి నంది అవార్డు



5లో



## ఈ-మొబిలిటీ వీక్‌ను ప్రారంభించిన కేటీఆర్

3లో

# 'సంత్ గురు రవిదాస్' 646వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నవతరం): గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్ లో నిర్వహించిన సంత్ గురు రవిదాస్ 646వ జయంతి వేడుకల్లో ఆదివారం నాడు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ గురు రవిదాస్ జయంతి వేడుకల్లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, ఎత్తరి మారయ్య, ఆబిద్, చందు ముదిరాజ్, మూసాకాన్, మసూద్, ఇబ్రహీం, దిలీప్, చెట్ల వెంకటేష్, శివ, చిన్న చౌదరి, మహేష్, తిరుపతి, హమీద్, అహ్మద్ అలీ, మోచి జాతి సంఘ ప్రెసిడెంట్ లక్ష్మణ్ కంబ్లే, వైస్ ప్రెసిడెంట్ శివాజీ ఉద్కర్, తదితరులు పాల్గొన్నారు.



గత సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా తన జిమ్ పరికరాలతో శివలింగాన్ని తయారు చేశాడు గ్వాలియర్‌లోని ఓ జిమ్ యజమాని. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. - మధ్యప్రదేశ్, నవతరం

# తెలంగాణలో ప్రపంచస్థాయి మొబిలిటీ వ్యాలీ







హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): మొబిలిటీ నెక్ట్స్ హైదరాబాద్ సమ్మిట్ 2023లో తెలంగాణ మొబిలిటీ వ్యాలీ (టీఎంవీ)ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. మంత్రి కేటీఆర్ కీలకోపన్యాసం చేస్తూ మొబిలిటీ నెక్ట్స్ హైదరాబాద్ సమ్మిట్ తెలంగాణ అండ్ ఇండియా మొబిలిటీ రంగంలో సాధించిన ప్రగతికి నిదర్శనమని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి కొత్త మొబిలిటీ ఫోకస్డ్ క్లస్టర్ టీఎంవీ, భారతదేశంలో స్థిరమైన మొబిలిటీ వృద్ధిని వేగవంతం చేస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. పరిశ్రమలు మరియు విద్యాసంస్థల క్రియాశీల భాగస్వామ్యంతో రూపొందించబడిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, భారతదేశంలోని తయారీ, పరిశోధన, అభివృద్ధి రెండింటికీ తెలంగాణను అత్యంత పోటీ గమ్యస్థానంగా మారుస్తుందని, తరగతి మౌలిక సదుపాయాలలో అత్యుత్తమంగా రూపొందిస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టెల్లాంటిస్‌లో సాఫ్ట్‌వేర్ బిజినెస్ అండ్ ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ – గ్లోబల్, అమెరికాస్ అండ్ ఆసియా హెడ్ జయేష్ రంజన్, వోల్వో గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ %�ు% ఎండీ మమతా చామర్తి, కమల్ బాలి తదితరులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్ కు స్వాగతం

మేడ్చల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (నవతరం): శామీర్పేటలోని ప్రజావాణి మీటింగ్ హాల్, గ్రౌండ్ ఫ్లోర్, ఐడీవోసీ లో జరిగిన కొత్త కలెక్టర్ అమోయ్ కుమార్ కు స్వాగతం అండ్ అవుట్‌గోయింగ్ కలెక్టర్ హరీష్ ఐఏఎస్ కు ఫేర్వెల్ కార్యక్రమంలో పాల్గొన్నారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మెపా ప్లేస్మెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నర్శింహుల రాకేష్ ముదిరాజ్



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): మెపా (మదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ రాష్ట్ర ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ గా హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం, సోమిడి గ్రామానికి చెందిన నర్శింహుల రాకేష్ ముదిరాజ్ ను నియామకం చేస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ లు సోమవారం నాడు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాకేష్ ముదిరాజ్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డా కొత్త గట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజ్ విద్యార్థులను ఉద్యోగార్తులు గా చేయడమే మెపా లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్య ఉద్యోగ సాధికారత సాధన లో భాగంగా రాకేష్ కి ఈ పదవి అప్పగించి అన్ని జిల్లాల్లో జాబ్ మేళా లు నిర్వహించే బాధ్యత అప్పగించి, రాకేష్ లాంటి యువత మెపా లో భాగస్వామ్యం కావడం సంతోషం అని అన్నారు. మెపా రాష్ట్ర ప్లస్మెంట్ సెల్ కన్వీనర్ గా ఎంపిక కాబడిన రాకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నన్ను ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రతి ముదిరాజ్ విద్యార్థికి ఉద్యోగం వచ్చేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డా.కట్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఉడుత మహేందర్ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్, జిల్లా నాయకులు భూమా బిక్షపతి, సుంచు రఘురాం ముదిరాజ్, సుంచు ప్రశాంత్, కుమార్ మాస్టర్, దువ్వ వేణు, ధువ్వ నవీన్, సింగారపు రామ కృష్ణ నాయిని ప్రభాకర్, సుధాకర్, పేసరు సతీష్, సంచు రాజు ముదిరాజ్ లు పాల్గొన్నారు.





## మానవత్వం తన మతం - అన్నదానం తన అభిమతం

ఆర్మూర్, ఫిబ్రవరి 6 (నవతరం): సిద్ధుల గుట్ట ఆలయంలో జీవన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నాడు చేపట్టిన అన్నదాన కార్యక్రమం, శివాలయములో ఆరతి రామాలయంలో హారతి, స్వామీ వారి పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్స్, ఆర్మూర్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.







# ఈ-మొబిలిటీ వీక్‌ను ప్రారంభించిన కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): హైదరాబాద్ ఈ-మొబిలిటీ వీక్‌ను ప్రారంభించడానికి హైదరాబాద్ నీలం రంగులో వెలుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... మేము తెలంగాణ కొత్త చలనశీలత పరాక్రమాన్ని ప్రదర్శిస్తున్నందున ఒక వారం వృద్ధి, పురోగతి కోసం ఎదురు చూస్తున్నామన్నారు.

## సీసీ కెమెరాలు ప్రారంభించిన మెదక్ జిల్లా ఎస్పీ



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (నవతరం): ప్రజల రక్షణ గురించి,ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణనే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఐపీఎస్. సోమవారం నాడు నిజాంపేట పోలీస్ స్టేషన్ పరిదిలోని చల్మెడ గ్రామం, నగరం తాండాలో మొత్తం 32 సిసి కెమెరాలను ప్రారంభించారు జిల్లా ఎస్పి పి.రోహిణి ప్రియదర్శిని.

## మహా శివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నవతరం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కాలనీలో గల శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.



# విజయవంతమైన మెగా 'మెపా జాబ్‌మేళా'

**హాజరైన 500 మంది ఉద్యోగార్థులు**

**మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్**





హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని న్యూజనరేషన్ జూనియర్ కాలేజీలో శనివారం నిర్వహించిన మెపా మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. ఈ మేళాలో ఐసీఐసీఐ బ్యాంకు, లాంబార్డ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, కొటాక్ మహేంద్ర, ఆటా ఏఐఏ, లాజిస్టిక్ సర్వీసెస్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ తదితర సంస్థల ప్రతినిధులు హాజరై ఉద్యోగార్థులకు అక్కడికక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించారు. శనివారం సాయంత్రం పొద్దుపోయే వరకు ఇంటర్వ్యూలు కొనసాగుతుండగా, అప్పటికే 250 మందికి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ మెగాజాబ్‌మేళాకు ముదిరాజ్ విద్యార్థులే కాకుండా అన్ని వర్గాల విద్యావంతులైన అభ్యర్థులు హాజయ్యారు. కాగా మెగా జాబ్‌మేళాను స్థానిక వార్డు సభ్యులు నాయకం లక్ష్మణ్ ప్రారంభించగా, సభకు మెపా జిల్లా అధ్యక్షుడు పిట్ల ఆంజనేయులు ముదిరాజ్ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణముదిరాజ్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... కేవలం ముదిరాజ్ యువత అభ్యున్నతి కోసమే కాకుండా అన్ని వర్గాల యువతీ, యువకుల బంగారు భవిష్యత్తు కోసం మెపా పాటుపడుతుందని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మెపా సిద్దిపేట జిల్లా కమిటీ తొలిసారిగా మెగా జాబ్‌మేళాను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం నాంధిగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల మెపా కమిటీలు వారి వారి జిలాల్లో జాబ్‌మేళాలు నిర్వహించాలని అందుకు అన్ని కంపెనీ ల యాజమాన్యాలు అంగీకారం తెలిపాయని అన్నారు. శనివారం నిర్వహించిన మేళాలో ఉద్యోగాలు కల్పించిన వివిధ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మునిసిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యుడు పాల సాయిరాం, సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, 16వ వార్డు కౌన్సెలర్ బర్ల మల్లికార్జున, 32వ వార్డు కౌన్సెలర్ బంగారం శ్రీలత రాజు, పట్టణ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గాడిచర్ల నరసమ్మ, బార్ కౌన్సల్ జనరల్ సెక్రటరీ మంతూరి సత్యనారాయణ, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపతరెడ్డి, టైమ్స్‌కో హెచ్‌ఆర్ ఎన్ రాకేష్, జేబీఎం సంతోష్, సతీష్, శ్రీనివాస్, శేకర్, రామ్మోహన్, నారదాసు దర్శన్, మెపా అసోసియేట్ అధ్యక్షులు బోనాల నాగరాజు, మంతురి మహేందర్, నీల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, సద్ది నాగేష్, అందె శంకర్, కోశాధికారి మంతురి సుమన్, జాయింట్ సెక్రటరీస్ బోనాల శ్రీనివాస్, తూటి యాదగిరి, ముఖ్య సలహాదారులు పిట్ల రాజయ్య, న్యాయ సలహాదారులు పొన్నం సురేష్ కృష్ణ లతో పాటు ముదిరాజ్ బందువులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

---

## దరువు అంజన్నకు ఉత్తమ నంది అవార్డు



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): తెలంగాణ ఉద్యమం లో విరోచిత పోరాటం, చేసిన త్యాగాలు గుర్తించిన తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక వారు ప్రముఖ గాయకులు దరువు అంజన్నకు ఉత్తమ నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఆదివారం నాడు వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమంలో ప్రజా గాయని విమలక్క, ఏపూరి సోమన్న, భైరగి, నేర్నాల కిషోర్, గిద్దె రాంనర్సయ్య, మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్, దారా దేవేందర్, వెన్నెల, యాకుబ్ అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ... కార్యక్రమ నిర్వాహకులు, దమ్మన్నపేట రాజు, బుల్లెట్ వెంకన్న, సురేందర్ లకు ధన్యవాదములు తెలిపారు.

## 30,727 మందికి కంటి పరీక్షలు

గ్రేటర్‌లో 12వ రోజు నాటికి లక్షమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం ఒక్కరోజే గ్రేటర్‌లో 274 కేంద్రాల్లో 30,727 మందికి పరీక్షలు చేశారు. అందులో 9,333 మందికి రీడింగ్ గ్లాసెస్‌ను పంపిణీ చేయగా.. 4,545 మందికి ప్రిస్క్రిప్షనరీ గ్లాసెస్‌కు సిఫారసు చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 115 కేంద్రాల్లో కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. మొత్తం 12,444 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 4,640 మందికి రీడింగ్ గ్లాసెస్‌ను పంపిణీ చేశారు. 1796 మంది రోగులకు ప్రిస్క్రిప్షనరీ గ్లాసెస్‌కు సిఫారసు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో 80 కేంద్రాల్లో మొత్తం 9,704 మందికి కంటి పరీక్షలు చేశామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. వారిలో 1775 మంది రోగులకు రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా, 1468 మందికి ప్రిస్క్రిప్షనరీ గ్లాసెస్‌కు సిఫారసు చేశారు.

---

## ఘనంగా "అవ్యక్త" ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్**





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 6 (నవతరం): బిహెచ్‌ఈఎల్ లోగల ఇంటర్నేషనల్ క్లబ్ లో ఆదివారం రోజున నిర్వహించిన "అవ్యక్త" ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించారు. వారితోపాటు శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, చంద్రయ్య తదితరులు హాజరయ్యారు. వార్షికోత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, చైర్మన్ కేశవ శ్రీరామ్ అధ్యక్షత వహించగా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా ఎంఎస్ దినేష్ మరియు అడ్వైజర్ గా ప్రణయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉత్తమమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ మానేజ్మెంట్, స్టాఫ్ రితీష, హంసిక, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఉస్మానియా యూనివర్సిటీకి 537.10 కోట్లు

ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహణ పద్దు కింద రూ.457.10 కోట్లు కేటాయిస్తూ సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ప్రగతి పద్దు కింద మరో రూ.80 కోట్లు కేటాయి ంచారు. మొత్తం 537.10 కోట్లు ప్రకటించారు. గత ఏడాదితో పోల్చితే ఈ సారి నిర్వహణ పద్దు రూ.39.04 కోట్లు అదనంగా కేటాయించారు. అంతేకాకుండా ఉస్మానియా, జేఎన్‌టీయూ, బీఆర్ అంబేద్కర్, జేఎన్‌యూఎఫ్‌ఏ యూనివర్సిటీల అభివృద్ధికి మరో రూ.500 కోట్లు కేటాయించారు. ఓయూలో మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయించిన రూ.80 కోట్లతో హాస్టల్ నిర్మాణం, సివిల్ సర్వీసెస్ అకాడమి, నాలుగు పీజీ కాలేజీలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, యూనివర్సిటీలలో రోడ్డు తదితర వాటికి వినియోగించనున్నారు. కోఠిలోని మహిళా యూనివ ర్సిటీకి రూ.100 కోట్లు కేటాయించారు. వీటితో యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పన, అడ్మినిస్ట్రేషన్ భవనం, వీసీ, రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిటీ కాలేజీ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించారు. అకాడమిక్ బ్లాకులు, కాలేజీ మరమ్మతులు, అదనపు తరగతి గదులు, సభలు, సమావేశాల నిర్వహణకు వినియోగించనున్నారు.

# ప్రజాఉద్యమ కవి, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి కి నంది అవార్డు





హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా ఉద్యమ కవి రచయిత, జర్నలిస్ట్ మోహన్ బైరాగి కి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక నంది అవార్డ్ 2023 ప్రకటించింది. తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమం లో ఆయన చేసిన కృషికి ఈ అవార్డు ప్రకటించినట్లు నిర్వాహకులు ప్రకటించారు. వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు బుల్లెట్ వెంకన్న, పాలాటి రాజు అధ్యక్షతన జరిగిన సభలో అరుణోదయ విమలక్క, నేర్నాల కిషోర్, మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్, యాకూబ్, దరువు అంజన్న చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులను, కళాకారులను గౌరవించుకోవడంలో భాగంగా ఈ నంది అవార్డుల కార్యక్రమం నిర్వహించినందుకు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక కు అభినందనలు తెలిపారు. కవి, రచయిత సీనియర్ జర్నలిస్ట్ గా ఇరవై ఐదు సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లో, సాహిత్య, పత్రికా రంగంలో కృషి చేస్తున్న హైదరాబాద్ కూకట్పల్లి కి చెందిన మోహన్ బైరాగి (చంద్రమోహన్) ఈ అవార్డు అందుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా మోహన్ బైరాగి మాట్లాడుతూ.. ప్రజల పట్ల ప్రేమతో, ప్రజాఉద్యమాలలో నిబద్ధత తో ఇప్పటివరకు సాగుతున్న నా ఉద్యమ సాహిత్య ప్రయాణం భవిష్యత్తు లో కూడా కొనసాగిస్తానని తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన గుర్రాలచెరువు గ్రామ మహిళలు

## అనూహ్యంగా స్పందించిన కలెక్టర్ అనుదీప్





**ప్రపంచం సెల్ ఫోన్లని కంప్యూటర్లగా వాడుతూ దూసుకు పోతుంది. గతంలో కట్టిన డాబా ఇళ్ళు పడగొట్టి అధునాతన భవంతులు, విల్లాలు కడుతున్నారు, ఫోన్లో ఒక్కక్లిక్ చేస్తే కావలసిన వస్తువులు ఇంటికే తెచ్చి ఇస్తున్నారు. ఇవ్వని మిగతా అందరికి వర్తిస్తాయి. కాని ఈ ఊరు వారికి ఏమీ దొరకవు, తెలియవు.అలాగని ఈ ఊరు ఎక్కడో అడవిలో లేదు .నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉంది. ఆ ఊరే గుర్రాలచెరువు. అశ్వారావుపేటకు మూడు కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంది. ఈ ఊరిని కే సి ఆర్ పంచాయితీగా మార్చినా, ఈ ఊరి దశ మాత్రం మారలేదు. కనీసం రేషన్ షాప్ కూడా లేదు, ఎలాంటి వసతులు లేని ఈ ఊరిపై 'నవతరం' ప్రత్యేక కథనం...**

అశ్వారావుపేట, ఫిబ్రవరి 6 (నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, గుర్రాల చెరువు మహిళలు ఆఊరి సమస్యలపై నడుం బిగించి ఇక్కడికి వందకిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం కలెక్టర్ ను కలిశారు. దాంతో ఆ ఊరి గురించి ఒక్కసారిగా మిగతా ప్రపంచానికి తెలిసింది. ఈ ఊరికి చుట్టూరా పచ్చని ఆయిల్ ఫామ్ తోటలు, ఖరీదైన భూములున్న జమిందారులు, ఖరీదైన మోటార్ సైకిల్స్, విలాసవంతమైన జీవితాన్ని గడిపే వాతావరణం ఉంటుంది. భూమిలేని నిరుపేదలు మాత్రం రోజు గడవక, పొట్టకోసం పాట్లు పడుతూ తాతలు నాడు కట్టిన పూరింట్లో మూడు నాలుగు కుటుంబాలు జీవిస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గత నలభై ఏళ్లల్లో ఈ ఊరికి ఒక్క ఇంటి స్థలం కూడా రాలేదు. ఊరిలో 200 ఇళ్ళు, 450 కుటుంబాలు ఉంటే అందులో 60 శాతం బి సి లు, 40 శాతం ఎస్ సి మాదిగలు ఉన్నారు. అందరూ రోజువారి కూలి పనికి వెళ్లి పొట్ట నింపుకోవలసిందే. ఈ ఊరిలో సగం మంది పేదవాళ్లే. గతంలో ఈ గ్రామం అశ్వారావుపేట పంచాయితిలో కలిసి ఉండేది. తరువాత గుర్రాలచెరువు, మారుతీనగర్ కాలనీ లను కలిపి గుర్రాలచెరువు పంచాయితీగా మార్చిన ఊరిలో సమస్యల్లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. అంటున్నారు ఇక్కడి మహిళలు. ఊరిలో పేదవారి ఇళ్ళన్నీ పూరి పాకలే వున్నాయి. అవ్వన్నీ చెదలు పట్టి కూలిపోవడానికి సిద్ధంగా వున్నాయి .ఆ ఇంట్లోనే రెండు, మూడు కుటుంబాలు కలిసి ఉంటున్నామని ఇక్కడి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితం ఇలా వెళ్ళిపోయింది. పోనీ పిల్లల జీవితమనా మంచిగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు కలెక్టర్ ను కలిసామని తెలిపారు. గత కొన్నాళ్ళుగా వీధి కులాయిలో బురద నీళ్లు వస్తున్నాయి అని చెప్పారు. హరిజన వాడలో మట్టి రోడ్ కూడాలేదు .బురదలో నడవ వలసిందే. స్కూల్ బిల్డింగ్ కూడా అవసాన దశలోవుందని, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయనీ, రేషన్ బియ్యం కోసం పని మానేసి రెండు రోజులు తిరిగితే గాని ఇంటికి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ నీ కలిసి తమ సమస్యలు చెప్పడంతో వారు అనూహ్యంగా స్పందించారని తెలిపారు. ప్రక్కనే ఉన్నా అధికారులని పిలిచి రేషన్ షాప్ ఏర్పాటు, శుద్ధ మంచినీటి సరఫరా, ఇళ్ల స్థలాలకు భూమి పరిశీలించాలని వంటి విషయాలపై వెంటనే చర్యలు తీసుసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కలపాల కాంతమ్మ (వ్యవసాయ కూలి గుర్రాలచెరువు), కలపాల సునీత, గుండె సంధ్య, కే చిలకమ్మ, తదితరులు ఉన్నారు.



జర్నలిస్ట్ జగదీశ్వర్



సర్పంచ్ సంజీవరెడ్డి

# జర్నలిస్టును బెదిరించిన సర్పంచ్ సంజీవరెడ్డి

పాపన్నపేట్, ఫిబ్రవరి 6 (నవతరం): నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లు ఉంది నాగసానిపల్లి సర్పంచ్ కథ... అగ్ర వర్ణానికి చెందిన వాడిని అన్న ధీమా..! దానికి తోడు గ్రామ సర్పంచ్ అన్న అహంకారం... అంతేకాదు ఆర్థిక బలం ...అంగ బలం తో రెచ్చిపోతూ... నోటికొచ్చినట్లు దురుసుగా ప్రవర్తించడం అతడికె చెల్లుతుంది... అదే ధీమాతో ఒక జర్నలిస్టును నోటికి వచ్చినట్లు మాట్లాడి నీ అంతు చూస్తా అంటూ హెచ్చరించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది... పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ శివారులో అడవి ప్రాంతం నుండి నిబంధనల కతీతంగా గ్రామీణ ఉపాధి పథకం కింద రోడ్డు వేస్తున్నాడు. ఏక్కడి నుండి ఎక్కడి వరకు రోడ్డు వేస్తున్నారు.. ఏ నిధులతో వేస్తున్నారు అని సూర్య రిపోర్టర్ జగదీష్ సంబంధిత అధికారిని అడగడమే పాపం అయ్యింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ సంజీవరెడ్డి వెంటనే ఫోన్ అందుకొని విలేకరిని నోటికి వచ్చినట్లు తిడుతూ బూతు పురాణం అందుకున్నారు.. అసభ్య పదజాలంతో నానా హంగామా చేశారు. విలేకరిని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిందిగా మెదక్ పట్టణ జర్నలిస్టు యూనియన్ ఫౌండర్ బివికె రాజు డిమాండ్ చేశారు. సమాజంలో చాలామంది అవినీతికి పాల్పడుతూ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి రెచ్చిపోతూ భయభ్రాంతులకు గురి చేయడం అలవాటుగా మారిందని ఆయన అన్నారు. గతంలో కూడా ఇతను దళిత ఉద్యోగిపై వ్యవహరించిన తీరు తెలిసింది అని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే అతడి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# భావితరాలకు గోసంపదను అందించాలి

## రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

పెద్దవంగర, ఫిబ్రవరి 06 (నవతరం): భావితరాలకు గో సంపదను అందించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, కొమురాం భీమ్ జిల్లా గోరక్ష సమితి అధ్యక్షురాలు దుర్గం రోజా అన్నారు. సోమవారం అవుతాపురం గ్రామంలో మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో సర్పంచ్ సలిదండి మంజుల తో కలిసి రైతులకు లేగ దూడలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నానాటికి పశుసంపద అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గోసంతతి వృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులు గోసంపదను వృద్ధి చేసుకోవడంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో గోశాల ప్రతినిధి కిరణ్ భాస్కర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంటరీ విచారణ కమిటీని వేయాలి

**ప్రభుత్వ రంగ సంస్థల నష్టానికి కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహిస్తూ ఆర్థిక శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**డా. సత్యం శ్రీరంగం డిమాండ్**





కూకట్ పల్లి, ఫిబ్రవరి 6 (నవతరం): అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంటరీ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల నష్టానికి కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహిస్తూ ఆర్థిక శాఖ మంత్రి రాజీనామా చేయాలని పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని ఫిరోజ్ గూడా స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంక్ వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సామాన్యుల కష్టార్జిత పొదుపు ఖర్చుతో తన సన్నిహితులకు, ఎంపిక చేసిన బిలియనీర్లకు లబ్ధి చేకూర్చేలా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో యావత్ భారత దేశం, మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి పిఎస్‌యులు మన దేశానికి గర్వకారణమని, కోట్లాది మంది భారతీయులు కష్టపడి సంపాదించిన డబ్బుతో నిర్మించబడ్డాయని అన్నారు. తన ప్రాణ స్నేహితుడికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం అదానీ గ్రూప్‌లో ఎల్ఐసి, ఎస్‌బిఐ, ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడి పెట్టేలా చేసిందని, ఎల్ఐసి అదానీ గ్రూప్‌లో భారీ పెట్టుబడులు పెట్టింది, గత కొన్ని రోజుల్లో 39 కోట్ల మంది పాలసీ హోల్డర్లు, ఎల్ఐసి పెట్టుబడిదారులు 33,060 కోట్లు నష్టపోయారని, ఎస్‌బిఐ ఇతర భారతీయ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు భారీ మొత్తంలో రుణాలు ఇచ్చాయని భారతీయ బ్యాంకులకు అదానీ గ్రూప్ సుమారు రూ. 80,000 కోట్లు బకాయిపడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క భారతీయ కార్పొరేట్ సంస్థకు వ్యతిరేకం కాదని అన్నారు. అదానీ గ్రూప్ పై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వం మౌనం వహించడం కుమ్మక్కు కిందకే వస్తుందని అన్నారు. మోడీ ఎప్పుడూ అవినీతికి వ్యతిరేఖంగా పోరాడుతానని అంటారు కదా మరి ఆ చిత్త శుద్ధి ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చేలా నిబంధనలను మార్చే ఆలోచనకు వ్యతిరేకం అని, పేదలు, సామాన్యులకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కోట్లాది మంది భారతీయుల కష్టార్జిత పొదుపును ప్రమాదంలో పడేస్తూ మార్కెట్ విలువను కోల్పోతున్న కంపెనీల్లో ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు పెట్టుబడులు పెట్టే అంశంపై చర్చను పార్లమెంట్‌లో ప్రారంభించేంత వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గా రాణి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, నల్లోల రాజేందర్, మధు మోహన్, జావీద్ ఆలీ, విట్టల్ రెడ్డి, కొన్నింటి శామ్యూల్, బంధిగ బాల నర్సింహా, నరసింహ యాదవ్, జ్యోతి, మొయినుద్దీన్, చిటుకోరు క్రిష్ణా, క్రిష్ణా రాజ్ పుత్, మట్టే ప్రసన్న కుమార్, మధు గౌడ్, మహేందర్, ముఖేందర్, హేమంత్, జల్లా శివ, సూర్య, శేఖర్ గజానంద్, మాదరి శ్రీను, భరత్, పుట్టపాక మధు, చంటి సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి దొంగలపై చర్యలు శూన్యం



**(లింగం శ్రీకాంత్, స్పెషల్ కరస్పాండెంట్ - తెలంగాణ)**

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 6(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మట్టి దొంగలు... మట్టి మాఫియాగా అవతారం ఎత్తి వారి ఆగడాలు మితిమీరుతున్నాయి. పడమటి నర్సాపురం డబల్ బెడ్ రూమ్ ఎదురుగా ఉన్న రెండు గుట్టలను మాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు ఈ మట్టి మాఫియా. గుట్టుచప్పుడు కాకుండా పెద్ద పెద్ద గుట్టలను జెసిబిలతో తవ్వి పెద్ద టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. సోమవారం 'నవతరం' దినపత్రికలో 'నర్సాపురంలో మట్టి దొంగలు పడ్డారు' అనే శీర్షికతో వార్త ప్రచురించడంతో అధికారులు, రిపోర్టర్లు అటువైపు వస్తారేమో అని ముందుగానే గమనించిన పడమటి నర్సాపురం సర్పంచ్ అటువైపు ఎవర్ని రాకుండా కాపలాగా ఉండి వచ్చిన వారికి మాయమాటలు చెప్పి పంపించడం జరుగుతుంది. అధికారులు సైతం మట్టి మాఫియాపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా విచ్చలవిడిగా అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. హైవే కాంట్రాక్ట వ్యాపారస్తులు ప్రభుత్వ రుసుము చెల్లించి ప్రభుత్వ నియమాల ప్రకారం మట్టిని తరలించాల్సి ఉన్నా అటువంటి పరిస్థితి మండలంలో కనిపించడం లేదు. అంతేకాకుండా ఎవరైనా ప్రశ్నించే వారిపై బెదిరించే ధోరణి నెలకొంది. ప్రభుత్వ యంత్రాంగం సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండతంతో గ్రావెల్ మాఫియా ఆగడాలకు అడ్డూ లేకుండా పోయింది. జిల్లా ఉన్నతాధికారులు మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలస్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా అక్రమార్కులు అక్రమ తవ్వకాలు జరిపి పబ్బం గడుపుకుంటున్నారు. దీనికి తోడు ఎవరైనా విలేకరి వారు నడిపించే దందా ను ప్రశ్నించిన, వార్తలు రాసిన వారిపై కేసులు పెడతామంటూ బెదిరించే ప్రయత్నంలో సర్పంచ్ ఉన్నారు.









### చేలకు వెళ్లే రోడ్లంతా గుంతలమయం

వందల సంఖ్యలో టిప్పర్లు పొలాలకు వెళ్లే దారిలో తిరగడం వల్ల రోడ్డంతా గుంతల మాయమైపోతున్నాయని రోడ్డు పక్కన ఉన్న పత్తి, మిర్చి, వరి పంటలపై దుమ్ము, దులి పడి పంటలు మొత్తం నాశనమైపోతున్నాయని సర్పంచ్ కి అనుకూలంగా ఉన్నవారికి పంట నష్టం ఇస్తామని, ఎదురు తిరిగిన వాళ్ళని బెదిరింపులు చేస్తున్నారని అక్కడ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలానికి వెళ్లేటప్పుడు ఎక్కడ ఏ టిప్పర్ వచ్చి తగిలిస్తారోనని భయభ్రాంతులతో గురైతున్నారు అక్కడి రైతులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# బిసిలకు బడ్జెట్‌లో మరోసారి అన్యాయం

## బిఎస్పికి భయపడే ఎస్సీలకు అధిక నిధులు కేటాయించిన ప్రభుత్వం

## కెసిఆర్ కుటుంబ పెద్ద అయితే ప్రగతిభవన్ కి రానివ్వాలి

## డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు,బహుజన్ సమాజ్ పార్టీ













హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నవతరం): తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి, ఎస్సీ సామాజిక వర్గాన్ని ఈ పార్టీకి దూరం చేయడం కోసమే బడ్జెట్ లో ఎస్సీలకు అత్యధికంగా 36 వేల కోట్లు కేటాయించిందని విమర్శించారు. దళిత బంధుకు 17వేల కోట్లతో పాటు ఎస్సీ సంక్షేమానికి 37 వేల కోట్లు కేటాయించారని తెలిపారు. అదేవిధంగా దళితబంధు పథకానికి గత ఏడాది కేటాయించిన 17వేల కోట్లు ఎవరికి పంచారో వివరాలు వల్లడించాలని డిమాండ్ చేశారు. బహుజన రాజ్యాధికార యాత్ర రెండవ విడతలో భాగంగా 174వ రోజు యాత్ర నేడు ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బిసిలకు ప్రస్తుత బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ మొత్తం జనాభాలో సగం బిసిలు ఉంటే బడ్జెట్ మాత్రం కేవలం మూడు శాతం మాత్రమే కేటాయించారని మండిపడ్డారు. 1.5 లక్షల కోట్లు కేటాయించాల్సిన చోట కేవలం 6వేల కోట్లు ఇచ్చి బిసిలపై వివక్ష చూపారని ఆరోపించారు. బిసిల కోసం ఖర్చు చేయాల్సిన సొమ్ముతో పాలకులు లిక్కర్ స్కాం, సొంత విమానాలు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మైనారిటీలు తెలంగాణలో పది శాతం ఉంటే కేవలం 2 వేల కోట్లు ఇచ్చారన్నారు. మరోసారి బహుజన ప్రజలను మోసం చేయడానికే కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం గత ఏడాది కేటాయించిన 12వేల కోట్లతో ఎక్కడ ఇళ్లు కట్టించారని ప్రశ్నించారు. ఇది కేవలం అంకెల బడ్జెట్ మాత్రమేనన్నారు. తెలంగాణ ప్రజలు ఇలాంటి అంకెలను చూసి మరోసారి మోసపోవడానికి సిద్దంగా లేరని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కుటుంబ పెద్ద కెసిఆర్ అయితే మరి కుటుంబ సభ్యులను ప్రగతి భవన్ కు ఎందుకు రానివ్వడం లేదని అడిగారు. ప్రగతి భవన్ కి వస్తున్న కుటుంబ సభ్యులను ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ కుటుంబ సభ్యులకు మీ ఫాంహౌస్ చూపెట్టాలని, మీరు వందల కోట్లు ఎలా సంపాదిస్తున్నారో కుటుంబ సభ్యులకు తెలపాలన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు బిఎస్పి కార్యకర్తలను బెదిరిస్తున్నారని, పథకాలు, ఫించన్లు రావని బెదిరిస్తున్నారని తెలిపారు. జెండాగద్దెలు కట్టకుండా అడ్డుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. బిఎస్పి అంత భయం ఎందుకన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వ కుట్రలను ప్రజలకు విప్పి జెప్పుతుందన్నారు. మీ నాటకాలు సాగనివ్వమని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ఎన్ని కుట్రలు చేసిన బహుజన్ సమాజ్ పార్టీ గెలుస్తుందని తెలిపారు. యాత్రలో భాగంగా నేడు నర్సింగాపూర్, పత్తిపాక, మల్లాపూర్, కటికెనపల్లి, బంజేరుపల్లి, గోపాలరావుపేట, ధర్మారం గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మద్దెల నారాయణ, నియోజకవర్గ ఇంచార్జి నక్క విజయ్, మండల అధ్యక్షులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లడమే మా లక్ష్యం

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

## పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, ఫిబ్రవరి 6 (నవతరం): కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలను హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని పిసిసి సభ్యులు డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. ఏఐసీసీ ఆదేశానుసారం రాహుల్ గాంధీ పిలుపు మేరకు, రేవంత్ రెడ్డి సూచనలతో దేశ వ్యాప్తంగా ప్రారంభమైన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం కూకట్ పల్లి నియోజక వర్గంలో పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కూకట్ పల్లి నియోజక వర్గ ప్రజలకి ఇంటింటికీ వెళ్లి తెలియచేస్తామని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటి మీద ఛార్జి షీట్ విడుదల చేసిందని, అనేక అబద్దపు వాగ్దానాలు చెప్పి అధికారంలో వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావొచ్చు, నిరుద్యోగ భృతి కావొచ్చు ఇవన్నీ కూడా చాలా మంది లబ్ధిదారులకు చేరలేదని తెలియచేసారు. అదేవిధంగా దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్ని తెగనమ్ముకుంటూ, కేవలం మతం ఆధారంగా దేశాన్ని విచ్చిన్నం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని ఆ ప్రయాత్నాలకి ప్రజలని చైతన్య వంతం చేయాలని చెప్పి భారత్ జోడో యాత్ర, హాథ్ సే హాథ్ జోడో అభియాన్ ఒక ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గా రాణి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, నల్లోల రాజేందర్, మధు మోహన్, జావీద్ ఆలీ, విట్టల్ రెడ్డి, కొన్నింటి శామ్యూల్, బంధిగ బాల నర్సింహా, నరసింహ యాదవ్, జ్యోతి, మొయినుద్దీన్, చిటుకోరు క్రిష్ణా, క్రిష్ణా రాజ్ పుత్, మట్టే ప్రసన్న కుమార్, మధు గౌడ్, మహేందర్, ముఖేందర్, హేమంత్, జల్లా శివ, సూర్య, శేఖర్ గజానంద్, మాదరి శ్రీను, భరత్, పుట్టపాక మధు, చంటి సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




TELANGANA
BUDGET
2023-24
రూ.2,90,396 కోట్లతో
రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2023-24
వ్యవసాయ రంగం రూ. 26,831 కోట్లు
నీటిపారుదల రంగం రూ. 26,885 కోట్లు
విద్యుత్ రంగం రూ. 12,727 కోట్లు
ఆసరా పెన్షన్లు రూ. 12,000 కోట్లు
దళిత బంధు రూ. 17,700 కోట్లు
రైతు రుణమాఫీ రూ. 6,385 కోట్లు
రెండు పడకల ఇళ్ల నిర్మాణం రూ. 12,000 కోట్లు
కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ రూ. 3,210 కోట్లు
ఎస్సీల ప్రగతి నిధి రూ. 36,750 కోట్లు
ఎస్టీల ప్రగతి నిధి రూ. 15,233 కోట్లు
బీసీ సంక్షేమం రూ. 6,229 కోట్లు
మైనారిటీల సంక్షేమం రూ. 2,200 కోట్లు
విద్యారంగం రూ. 19,093 కోట్లు
వైద్య, ఆరోగ్య రంగం రూ. 12,161 కోట్లు
మహిళా, శిశు సంక్షేమం రూ. 2,131 కోట్లు
పంచాయతీ రాజ్ శాఖ రూ. 31,426 కోట్లు
పురపాలక శాఖ రూ. 11,372 కోట్లు
పరిశ్రమల శాఖ రూ. 4,037 కోట్లు
హోం శాఖ రూ. 9,599 కోట్లు
TelanganaCMO
cm.telangana.gov.in